# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :176 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 11-09-2024 | పేజీలు:4 వెల: 2.00


## బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు..

బాసర,సెప్టెంబర్10: బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 3వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 12వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆలయ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేసే అదికారులు పాల్గొని భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

## తెలంగాణకు సవాల్‌గా భారీ రుణ భారం: సీఎం రేవంత్



హైదరాబాద్ : దేశంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ అని, రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని చెప్పారు. దేశంలోనే వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. భారీ రుణ భారం రాష్ట్రానికి సవాల్‌గా మారిందని చెప్పారు.గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరింది. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు కూడా ఉన్నాయి. గత పదేండ్లలో మౌలికవసతుల కోసం ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకున్నదని. రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు ఇప్పుడు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్రపై ప్రభావం చూపే అవకాశం. ఈ రుణాల సమస్యను పరిష్కరించేందుకు మీకు తగిన సహాయం, మద్దతు లభిస్తుంది. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం లేదా అదనపు ఆర్థిక సహాయం అందించాలన్నారు.కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాలో 41 శాతం నుంచి 50 శాతం పెంచుతున్నారు. అన్ని రాష్ట్రాల కోసం ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. తమ డిమాండ్‌ను నెరవేర్చితే.. దేశాన్ని 5 లియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధాని మోదీ లక్ష్య సాధనకు సంపూర్ణంగా సహకరించేలా ట్రిప్పును మార్చారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దామని తెలియజేసారు. రాష్ట్రానికి తగిన సహాయం అందించాలన్నారు. దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామని చెప్పారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో తమ మద్దతు కోరుతున్నామని, తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు తమను తాము సమర్థించుకుంటున్నామని.

## కేంద్రం తీసుకుంటున్నది ఎక్కువ.. ఇచ్చేది తక్కువ: ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ :పన్నుల నుంచి మాకు వచ్చే ఆదాయం వాటాను 41% నుంచి 50% పెంచాలని ఆర్థిక సంఘం బృందాన్ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం బృందం ఛైర్మన్ అరవింద్ పనగఢియా నేతృత్వంలో నేడు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, , మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 6.85 లక్షల కోటప్ప పైగా రుణంతో తెలంగాణ సతమతం అవుతున్నదని ఆర్థిక సంఘం దృష్టికి ఆయన తెచ్చారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సెస్ లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కోరారు.

తీసుకునేది ఎక్కువ -ఇచ్చేది తక్కువ

రాష్ట్రాల నుంచి అధికంగా పన్ను వసూల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే విషయంలో మాత్రం కనికరించడం లేదన్నారు భట్టి. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని గుర్తు చేశారు. వాటా పెరిగినట్లయితే . సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని భట్టి పేర్కొన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదు అన్ని రాష్ట్రాలకు సంబంధించినదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రిక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని తెలిపారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం పెద్ద అంతరం ఉందని గణాంకాలతో వివరించారు.ఇలాంటి అసమానతలు మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చరిత్రను ప్రస్తావించారు. సమానతల పరిష్కారానికి మౌలిక



సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

రైతు భరోసా రాష్ట్రానికి జీవన రేఖ

రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని అంటూ తెలంగాణలో ఈ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు భట్టి. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రయోజిత పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నది. ఆదికంగా వేగంగా అడుగులు వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని అర్థిక సంఘానికి విన్నవించారు భట్టి.

## వరుస ఓటములతోనే విదేశీ గడ్డపై రాహుల్ అసహనం

న్యూఢిల్లీ,వరుస ఓటముల షాక్‌తో విదేశీ పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తన అసహనం వెళ్లగక్కగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం దేశభక్తి కలిగిన వారు చేయాల్సిన పని కాదని హితవు పలికారు. రాహుల్ ఇప్పుడు ప్రభుత్వాన్నే కాదు ఎన్నికల కమిషన్‌ను కూడా ప్రశ్నిస్తున్నారని చెప్పారు. శివరాజ్ చౌహాన్ మంగళవారం జార?ండ్ రాజధాని రాంచీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.వరుస ఓటములతో రాహుల్ నిస్తేజానికి సిద్ధమని ఎద్దేవా చేశారు. విపక్ష నేత హుందాగా వ్యవహరించాలని, ఆయన జవాబుదారీతనంతో వ్యవహరించాలని అన్నారు. రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టిన దేశంతో ఏమాత్రం మమేకం కాలేదని దుయ్యబట్టారు. ఇక జార?ండ్‌ను ప్రస్తుత ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని. అపార సహజవనరులతో సుసంపన్నమైన రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం లూటీ చేసి విధ్వంసానికి తెగబడిందని.జార?ండ్‌లో నేతల నుంచీ గుట్టలుగా పోసిన నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. ఐదేండ్లుగా ప్రజల కోసం వారు ఏమీ చేయలేదని, ఇప్పుడు ఎన్నికలు ముంచుకొస్తుండగా హడావిడి ప్రచారం




జరుగుతోంది. జార?ండ్ పాలకుల తీరును రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని, వాస్తవాలను ప్రజల ముందుంచి సోరెన్ సర్కార్‌ను సాగనంపేందుకు బీజేపీ సంసిద్ధంగా ఉందని చెప్పారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి కాషాయ సర్కార్ కొలువుతీరేలా పార్టీ శ్రేణులు పాటుపడుతున్నాయని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

## నెల రోజుల్లో 18 రైలు ప్రమాద ఘటనలు..



న్యూఢిల్లీ, దేశంలో వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక రాష్ట్రంలో రైలు ప్రమాదాలకు కుట్ర పన్నుతున్న ఘటనలు గత కొన్ని రోజులుగా పెరిగాయి. మొన్నటికి మొన్న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రైలు (ట్రైన్) పట్టాలపై సిలిండర్ పెట్టి రైలును పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించారు. ఈ ఘటన మరవక ముందే అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకుంది. రాజస్థాన్ (రాజస్థాన్)లోని అజ్మీర్ (అజ్మీర్)లో రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్లు తెలిసింది.పూలేర - అహ్మదాబాద్ రూట్‌లో రైలు ట్రాక్‌పై దుండగులు సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెను (సిమెంట్ బ్లాక్) ఉంచారు. రైలు దాన్ని ఢీ కొట్టి ముందుకు దూసుకెళ్లింది. అయితే అదృష్టవశాత్తూ ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఈ వరుస రైలు ప్రమాదాలపై భారతీయ రైల్వే (ఇండియన్ రైల్వే) తాజాగా స్పందించింది. గత నెల ఆగస్టు నుంచి ఈ నెల 8వ తేదీ వరకూ 18 ఘటనలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు. ఇందులో అజ్మీర్‌లో ఆదివారం ఒక్కరోజే రెండు ఘటనలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.రైళ్లను పట్టాలు తప్పించేందుకే ఈ కుట్రలు జరుగుతున్నాయని. ఈ 18 ఘటనల్లో 15 ప్రమాదాలు ఆగస్టులో జరగ్గా.. మరో మూడు నెల (సెప్టెంబర్‌లో) జరిగినట్లు వివరించింది. రైలు ట్రాక్‌లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించారు. వీటిలో ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్‌లు, సిమెంట్ దిమ్మెలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లోనే వెలుగు చూసినట్లు ఉన్నాయి. ఆ తర్వాత పంజాబ్, జార?ండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్రమాదాలు జరిగినట్లు వివరించింది. ఇక జూన్ 2023 నుంచి ఇప్పటి వరకూ ఈ తరహా ఘటనలు 24 జరిగినట్లు.

7 నెలల్లో 19 ఘటనలు..

ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకూ 7 నెలల కాలంలో దేశంలో ఏకంగా 19 రైలు ప్రమాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్క జూలైలోనే నాలుగు రైళ్లు పట్టాలు తప్పాయి. వరుసగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ మోదీ సర్కారు నిర్లక్ష్య వైఖరిని వీడటం లేదు. ఏటా లక్షల కోట్ల ఆదా యం సమకూరుతున్నా ట్రాక్‌ల నిర్వహణకు ఏటికేడు నిధులు తగ్గిస్తుండటంతో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా మారింది.

## హుస్సేన్‌సాగర్‌లో గణేష్ నిమజ్జనాలకు అనుమతి లేదు.. ట్యాంక్‌బండ్‌పై ఫ్లెక్సీలు



హైదరాబాద్ : గణేష్ నిజమజ్జనం (గణేశ నిమజ్జనం) అంటేనే గుర్తుకువచ్చేది హుస్సేన్‌సాగర్. ఏటా నగరం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే వినాయకులు హుస్సేన్‌సాగర్‌లో గంగమ్మ ఒడికి చేరుకుంటారు. ఖైరతాబాద్ గణేషుడి నుంచి గల్లీల్లో ఏర్పాటు చేసే చిన్నచిన్న బొజ్జ గణపయ్యలను కూడా సాగర్‌లోనే నిమ్మజ్జనం చేస్తారు. ఇప్పుడు ఆనవాయితీకి ఈ సారి ఫుల్ స్టాప్ పడనుంది. ఈ ఏడాది హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనాలకు అధికారులు అనుమతించడం లేదు. ఇందులో భాగంగా ట్యాంక్ బండ్‌లో భారీగా ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జనాలకు అనుమతి లేదంటూ ఫ్లెక్సీలు పెట్టారు. హైకోర్టు మేరకు సాగర్‌లో విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి లేదంటూ అందులో పేర్కొన్నారు. జీహెచ్‌సీ, హైదరాబాద్ పోలీసుల పేరుతో ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే వీటిని ఎవరు పెట్టారనే విషయంపై స్పష్టత రాలేదు.హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనంపై నేడు హైకోర్టులో విచారణ జరుగనుంది. సాగర్‌లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని గతంలో హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, హైకోర్టును అధికారులు అమలు చేయడంలేదని లాయర్ వేణుమాధవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో హైడ్రాను కూడా ప్రతివాదిగా చేర్చాలని నిర్ణయించారు. సాగర్ పరిరక్షణ బాధ్యతలను హైడ్రా చూస్తున్నదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

## ఎమ్మెల్యేల అనర్హత ఇష్యూ.. కేసీఆర్ హ్యాపీగా లేరా?

హైదరాబాద్,ప్రజా క్షేత్రంలో ఓడిపోయినా.. న్యాయస్థానంలో గెలిచామని గులాబీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నా రా? ఈ విషయంలో కేసీఆర్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు? ఎమ్మెల్యేలపై వేటు కష్టమనే విషయం ఆయనకు ముందే తెలుసా? అందుకోసమే న్యాయస్థానం తీర్పు ఇచ్చినా సైలెంట్ ఉన్నారా? పార్టీ నుంచి వెళ్లబోయే ఎమ్మెల్యేలను ఆపేందుకు ఈ ఎత్తుగడ వేశారా? ఇలా రకరకాల ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి.తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై బీఆర్ఎస్ నేతలు వేసిన అనర్హత పిటిషన్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ అంశాన్ని కేవలం నాలుగు వారాల్లో తేల్చాలని స్పీకర్ కార్యాలయం కార్యదర్శిని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పుపై గులాబీ పార్టీ నేతలు ఎంజాయ్ చేశారు.. చేస్తున్నారు. కేసు గురించి ఏం జరుగుతుందో కూడా బీఆర్ఎస్ నేతలకు అంతా తెలుసు. న్యాయస్థానం తీర్పు రాగానే అదిగో ఉప ఎన్నికలు వస్తున్నాయంటూ హడావుడి తప్పితే.. ఏమీ ఉండదని వాళ్లకూ తెలుసు.ఇక్కడ చాలా అంశాలను ప్రస్తావిస్తున్నారు కాంగ్రెస్ వాదులు. ఎమ్మెల్యేల అనర్హత గురించి నిర్ణయం తీసుకునే అధికారం న్యాయస్థానాలకు లేదని చెబుతున్నారు. ఏది జరిగినా స్పీకర్ నిర్ణయం మేరకు మాత్రమే ఉంటుంది. ఆయన నిర్ణయంపై న్యాయస్థానం రాజ్యాంగ సమీక్ష చేసే అధికారం కలిగి ఉంటాయని కొన్ని కేసుల సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయం తెల్సిందే. న్యాయస్థానం గడువు ఇచ్చిన నాలుగువారాలు అంటే ఒక నెల. నాలుగు వారాల తర్వాత న్యాయస్థానం ఇచ్చే తీర్పును డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయవచ్చు. ఇక్కడ కుదరదంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు. ఈ తతంగమంతా అయ్యేసరికి మూడు లేదా నాలుగేళ్లు పడే ఛాన్స్ వుందని అంటున్నారు.అందుకే ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ సైలెంట్‌గా వున్నారని, అంత హ్యాపీగా లేరని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ తరహా పనులే చేసిందని గుర్తు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు.బీఆర్ఎస్ నుంచి వెళ్లిన, త్వరలో వెళ్లబోతున్న ఎమ్మెల్యేలను కాస్త భయపెట్టడం తప్పితే మరొకటి



లేదన్నది ఆ పార్టీ నేతలే స్వయంగా చెబుతున్నారు. ఎమ్మెల్యేల అనర్హత గురించి మాట్లాడే నైతిక హక్కు కారు పార్టీకి లేదంటున్నారు. గడిచిన పదేళ్లు కేసీఆర్ వివిధ పార్టీలను బీఆర్ఎస్ లో కలిపేశారని గుర్తు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా చేయలేదని అంటున్నారు. ఆ పార్టీలో లైఫ్ ఉందని భావించిన నేతలు వస్తున్నారని అంటోంది. ఎమ్మెల్యే అనర్హతపై బీజేపీ నేతలు నోరు ఎత్తే ఛాన్స్ లేదని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. గడిచిన పదేళ్లు కేంద్రంలోని మోదీ సర్కార్ ఆ తరహా ఎత్తుగడులు ఎన్నో చేసిందని అంటున్నారు.పెద్దల సభలో మెజార్జీ లేకుండా ప్రత్యర్థి పార్టీ నేతల చేత రాజీనామా చేయించి బలాన్ని పెంచుకుం దని అంటున్నారు. ఇప్పుడూ అదే చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రీసెంట్‌గా టీఎంసీ రాజ్యసభ సభ్యుడు రాజీనామా వెనుక ఇదే జరిగిందని గుర్తు చేస్తున్నారు. గతంలో టీడీపీ ఎంపీలను ఆ పార్టీకి రాజీనామా చేయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

### ట్యాంక్‌బండ్‌పై రాములు నాయక్ పూజలు

హైదరాబాద్, తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని... గంగమ్మ తల్లిని శాంతింపజేసేందుకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ హుసైన్ సాగర్ లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీఆర్ఎస్ చేస్తే సంసారం.. మేం చేస్తే వ్యభిచారమా?

హైదరాబాద్:బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అంశంపై శాసన సభాపతి నిర్ణయం తీసుకోవాలంటూ హైకోర్ట్ నేపథ్యంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంపై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేస్తే సంసారం.. మేం చేస్తే వ్యభిచారమా? అని ఆయన ప్రశ్నించారు. "నేను రూల్ ప్రకారం ఎంపీగా పోటీచేశాను. బీఆర్ఎస్ వాళ్లు మాకు రూల్స్ చెప్తారా?. అనర్హత గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కేసీఆర్" అని దానం నాగేందర్ అన్నారు.

కేసీఆర్ ప్రభుత్వ హాయంలో పీఏసీ ఛైర్మన్ బాధ్యతలు అక్బరుద్దీన్ ఒవైసీకి ఎందుకు ఇచ్చారని బీఆర్ఎస్‌ను దానం నాగేందర్ ప్రశ్నించారు. "కేసీఆర్ హాయంలో ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ ఎందుకు ఇవ్వలేదు?. స్పీకర్ నిర్ణయం తర్వాత మా నిర్ణయం మేం చెప్తాం. బీఆర్ఎస్ నాయకులు శునకానందం పొందుతున్నారు. సరైన సమయంలో ఏం చేయాలో మాకు తెలుసు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్న వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారా?. రాష్ట్ర ఖజానా దోచుకున్న వాళ్లు ఇప్పుడు ఏం అర్హత ఉందని మాట్లాడుతున్నారు?. వాళ్లపై వస్తున్న ఆరోపణలు తప్పించుకునేందుకు మాపై



ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్ ఏర్పాటు. అనర్హతకి సంబంధించి ఎక్కడ మాట్లాడాలో అక్కడే మాట్లాడుతా. దోచుకున్న డబ్బు దాచుకోవడానికి కేటీఆర్ విదేశాలకు వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీలో ఓడిన వాళ్లకి విశ్వాసం లేదు. గెలిచిన వాళ్లకి విశ్వాసం లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏం చేయాలో అర్థం కాక భయపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎవరు మిగలరు" అని దానం నాగేందర్ అన్నారు.

## సంపాదకీయం

బుధవారం 11-09-2024

# ఓటుతో మంచిని ఎంచుకోవచ్చు !

దేశంలో రాజకీయాల తీరు మారడం లేదు. ఉచిత పథకాలు, ఓట్ల కోసం డబ్బుల పందేరం వంటి చర్యలతో అధికారమే లక్ష్యంగా చేస్తున్న కుటిల యత్నాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవు. ప్రజలు కూడా ఉచిత పథకాలతో సంతృప్తి చెందడం వల్ల నష్టపోయేది వారే. ప్రి ఎన్నికలోనూ పరిణతి చూపాల్సిన బాధ్యత ఓటర్లతే. ఓటు నమోదు చేసుకోవడం, దానిని సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. రానున్న కొన్ని రోజుల్లో హర్యానా, జార్ఖండ్, ఢిల్లీ, కాశ్మీర్‌లలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఆయా రాష్ట్రాల ప్రజలు నాయకుల ఉపన్యాసాలకు ఉప్పొంగి పోకుండా ఆలోచన చేయాలి. వివేచనతో ఓటేయాలి. ఓటు మన భివష్యత్‌కు సూచికగా గుర్తించాలి. ఇటీవల ఉచిత పథకాలకు ఆర్థికంగా అమలు చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ఎన్నికల సంఘం పార్టీలను కోరుతూ లేఖ రాయడం.. ఉచితాలతో ప్రజలే నష్టపోతారని ఆర్‌బిఐలోని ఓ ఉన్నతాధికారి చెప్పడం చూస్తుంటే ప్రజలు చైతన్యం కావాల్సి ఉంది. ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నా.. వారిని ఉచితాలతో మభ్యపెట్టి దేశాన్ని వెనక్కి నెడుతున్నారు. గెలుపు కోసం ఎంతకైనా తెగించడంలో రాజకీయ పార్టీలు అరితేరాయని ఇటీవల జరిగిన ఎన్నికల్లో మరోమారు చూశాం. ఎన్నికలో ప్రజలు కూడా పెద్దగా ఎవరు గెలుస్తారు..ఎవరిని గెలిపించాలన్న ధోరణిలో లేరు. ఎవరు ఎంత డబ్బులు ఇస్తారా అన్నది మాత్రమే చూస్తున్నారు. ఓట్ల కోసం ఇక్కడ చేస్తున్న కసరత్తు అంతాఇంతా కాదు. ఓ రకంగా ఖరీదైనవిగా ఎన్నికలు మారుతున్నాయి. ఓటేసినంత మాత్రాన తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో ప్రజలు తెలుసుకోవాలి. నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలా కాఉండా గుడ్డిగా డబ్బులకు, మద్యానికి, హామీలకు లొంగింతే మునిగేది ప్రజలే అన్నది కూడా గుర్తించాలి. ఉచిత పథకాలను సంక్షేమంగా చెప్పుకుంటున్న నాయకులు ప్రజల అభివృద్ధిని కాంక్షించడం లేదు. ఉచితాలు, సంక్షేమాలు, అభివృద్ధి తదితర పథకాలపై విస్తృతమైన చర్చ సాగాలి. ఎక్కడో ఒక దగ్గర విభజన రేఖ గీయాలి. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదు బదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఇలాంటివన్నీ అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. బతకాడానికి అవకాశాలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించడం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు అయినా.. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలిగినా..ఎన్నికలు వచ్చేసరికి తాయిలాలు లొంగిపోతున్నారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించవచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యువకుడు, బాగా చదువుకున్న అఖిలేశ్ యూపిని చక్కదిద్దుతారని ప్రజలు ఊహించారు. కానీ ములాయం పాలనలో ఉన్న గూండారాజ్యమే కొనసాగింది. ఈ క్రమంలో ప్రధానంగా యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇసతున్నారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. పాలకులు మంచిపాలన ఎలా ఇవ్వాలన్నది మరచి ఇప్పుడు ఉచిత పథకాలు, డబ్బుల పందేరాలపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలను కుంటున్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ఇవేవీ రాజకీయ నేతల ప్రణాళికలు ఉండవు. ప్రజలను ప్రేమతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శతృవులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురు తున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారించకుంటే దేశం అధోగతి కాగలదు. ఆమ్ ఆద్మీ నేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మెరుగైన పాలననే ప్రధానంగా ప్రచారం చేసినా ..ఆయన కూడా ఇప్పుడు ప్రజలకు తాయిలాలు ఇచ్చే ఆలోచనలతో పార్టీని ముందుకు తీసుకుని వెళుతున్నారు. ప్రతి ఎన్నికల్లో గెలుపోటములు సహజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. విస్తరణ కాంక్షలో పార్టీలో ప్రజలకు తాయిలాలనే నమ్ముకుంటున్నారు. ఇందుకు కేజ్రీవాల్ భిన్నం కాదని నిరూపించు కున్నారు. పార్టీలు ఏవైనా ప్రజలు ఉచితాలకు దూరంగా ఉండాలి. ఓట్లను అమ్ముకోకుండా ఉండాలి. పార్టీల అధికారం కోసం తాము బలవుతున్నామని గుర్తించాలి. లేకుంటే దేశం అధోగతి పాలుకాక తప్పదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శృతిమించుతున్న తాయిలాలపై పోరాడాలి. డబ్బుల పందేరాన్ని వ్యతిరేకించాలి. పన్నులు కట్టిన డబ్బులతో పందేరాలను నిలదీయాలి. అప్పుడే అభివృద్ధి అన్నది సాగుతుంది. లేకుండా గతుకుల రోడ్లు తప్పవు. అభివృద్ధి కనిపించదు. ప్రజలు మారితేనే రాజకీయాలు మారుతాయి.

# ఊపిరాడని ఉత్తరాంధ్ర! ..ఏకధాటిగా కుంభవృష్టి



విశాఖ,బంగాళాఖాతంలో ఒక వాయుగండ తప్పిందని ఉత్తరాంధ్రా జనం ఊపిరి పీల్చుకుంటే.. మరో వాయుగండం విరుచుకుపడింది. ఒడిశా-బంగాల్ తీరాన్ని ఆనుకుని ఈ వాయుగుండం క్రమంగా వాయువ్య దిశగా కదులుతోంది. వాయుగుండం నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలను ఇప్పటికే వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ తో అప్రమతం చేసింది. జూలై, ఆగస్టు నెలల్లో అడప దడప వర్షాలతో .. ఏరువాక సాగీ సాగింది. మరో వాయుగండం ఉందని వారం కిందటే కబురు అందింది. ఈ స్థితిలో రెండు రోజులుగా ఉత్తరాంధ్రాను కుంభవృష్టి ముంచెత్తింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో ఎడతెరపిలేని వాన కురుస్తోంది. అటు మన్యంలోనూ, ఇటు సాగరతీరాన జన జీవనం స్థంభించింది.రోడ్లు ధ్వంసమయ్యాయి. పొలాలు నీట మునిగాయి. ప్రాజెక్టులకు వరద పోటు ఉగ్రరూపం దాల్చుతోంది. అనకాపల్లి జిల్లాలోని తాండవ జలాశయంలో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. అధికారులు ఇక్కడ రెండు గేట్లు ఎత్తి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 380 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 379 అడుగులుగా నమోదైంది. తాండవ జలాశయం నుంచి వరద రహదారిపై పొంగి ప్రవహిస్తోన్న క్రమంలో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.ఉప్పరగూడెం – గన్నవరం మెట్ట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అటు, కల్యాణపులోవ జలాశయం ప్రమాదకర స్థాయికి చేరుకోగా.. 4 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. నర్సీపట్నం – తుని మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నర్సీపట్నం –తుని మధ్య వాగులు పొంగి పొర్లుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వట్టిగెడ్డ జలాశయం పొర్లు కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇక రాకపోకలు స్థంభించాయి..రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వట్టిగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. జోలాపుట్ జలాశయం నుంచి 23 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. అటు, డుడుమా జలాశయం 4 గేట్లు ఎత్తి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోనూ విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల దృష్ట్యా విశాఖలోని ఆంధ్రా వర్శిటీకి సెలవు ఇచ్చారు. సోమవారం జరగాల్సిన పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేశారు. అటు, శ్రీకాకుళం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లోనూ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

### విజయనగరంలో.. జనజీవనం అస్తవ్యస్తం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో విజయనగరం జిల్లా అంతటా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే రెండురోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం రెడ్ అలర్ట్ జారీ చేసింది గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలోని అయ్యన్నపేట కోమటి చెరువు నిండిపోవడం తో రహదారిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దుప్పాడ –అయ్యన్నపేట ప్రధాన కూడలిలో వరద ప్రవాహం క్రమ క్రమంగా పెరగడంతో ఆ ప్రాంతమంతా వరద నీటితో నిండిపోయింది. దీంతో దుప్పాడ, అయ్యన్నపేట, జొన్న వలస, పినవేమలి, పెదవెమలి, తదితర గ్రామాలకు వెళ్ళే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాలు లోతు ఎత్తు నుంచి వరద ప్రవాహం కొనసాగడంతో వాహనదారులు ఆపసోపాలు పడ్డారు. ముఖ్యంగా ద్వి చక్ర వాహన చోదకులు వాహనం నడపలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### మంత్రి శ్రీనివాస్ .. ఆరా

ఆదివారం రాత్రి భారీ వర్షం నేపథ్యంలో విజయనగరం జిల్లాలో చేపట్టాల్సిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ , ఎస్పీతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చర్చించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్, ఎస్పీని మంత్రి ఆదేశించారు. అధికార పర్యటనలో భాగంగా ప్రస్తుతం బెంగళూరులో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అక్కడ నుంచే కలెక్టర్ ఎస్పీతో ఫోన్లో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశారు. వరద నీటిలో మునిగిన తెర్లాం మండలం నందిగాం రైతులను ఓదార్చాలని, విజయనగరం – విశాఖ రహదారి రాజపులోవ వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరిన నేపథ్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసి వాహన రాకపోకలను నియంత్రించాలని, భోగాపురం పోలీసులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 16.8 మిల్లీమీటర్ సగటు వర్షం కురవగా, వీతంపేట, కురుపాం మండలాల్లో అత్యధికంగా 2 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లాపై వర్ష ప్రభావం, అధికార యంత్రాంగం ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చర్చించారు. నదులు, రిజర్వాయర్లులో నీటి మట్టంపై ఆరా తీశారు. తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో నీటి పరివాహ ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ కాలువవైపు వెళ్లకుండా చూడాలని కలెక్టర్కు సూచించారు. అధికారం యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదలశాఖ ఈఈని కలెక్టరేట్లోనే ఉంచి, ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తూ తగు చర్యలను తీసుకోవాలని మంత్రి సూచించారు.

### అరకు ఘాట్ రోడ్డులో రాకపోకలపై ఆంక్షలు

అల్లూరి జిల్లాలోని కొత్తపల్లి జలపాతం ఉగ్రరూపం దాల్చింది. వాయుగుండం ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాలతో వరద పోటెత్తింది. దీంతో పర్యాటకులు సందర్శనకు రావద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాతే అనుమతిస్తామని తెలిపారు.ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రా గృహల మూసివేత.. ఇప్పటికే చాపరాయి, కటికి జలపాతాలు, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, గిరిజన మ్యూజియంలను అధికారులు మూసివేశారు. అడ్డతీగల మండలం ఎగువ ప్రాంతంలో నుంచి భారీగా వరద నీరు మద్దిగడ్డ రిజర్వాయరు లోకి చేరడంతో రిజర్వాయర్ 188 మీటర్లు గాను ప్రస్తుత నీటిమట్టం 187.4గా రావడంతో మద్ది గడ్డ రిజర్వాయర్ కు చెందిన మూడు గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి వరద నీరును వదులుతున్నారు దీని ప్రభావం తో యేలేరు రిజర్వాయరు నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది.

### వదర గుప్పెట్లో తూర్పు గోదావరి ఏజెన్సీ

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం లో బురద కాలువకు గండి పడింది. శ్రీరంగపట్నం గ్రామంలోకి వరద నీరు ప్రవేశించి ఇళ్లలోకి చేరింది. భారీ వర్షాలకు తరచూ శ్రీరంగపట్నం గ్రామం బురద కాలువ ముంపులోకి చిక్కుకుంటుంది. అడ్డతీగల మండలం%ౌ% ఎగువ ప్రాంతంలో నుంచి భారీగా వరద నీరు మద్దిగడ్డ రిజర్వాయరు లోకి చేరడంతో రిజర్వాయర్ 188 మీటర్లు గాను ప్రస్తుత నీటిమట్టం 187.4గా రావడంతో మద్ది గడ్డ రిజర్వాయర్ కు చెందిన మూడు గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి వరద నీరును వదులుతున్నారు%ౌ% దీని ప్రభావం తో యేలేరు రిజర్వాయరు నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది.వదర ఉధృతికి కాండ్రకోట దబ్బ కాలువపై తాత్కాలిక బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం మైంది. పెద్దాపురం మండలం కాండ్రకోటలో. కాండ్రకోట నుంచి అటు కట్టమూరు. తూర్పు పాకల జే. తిమ్మాపురం గ్రామాలకు వెళ్లే బ్రిడ్జి గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి కూలిపోవడంతో అప్పట్లో తాత్కాలికంగా మట్టి వారిదని నిర్మించారు. ఆదివారం ఏలేరు రిజర్వాయర్ నుంచి 9,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఈ నీటి ఉధృతికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి వంతెన పూర్తిగా ధ్వంసం అయింది, అటు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది అలాగే రైతులు కాండ్రకోట నుంచి తమ పొలాలకు వెళ్లాలంటే సుమారు ఐదు కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్ళవలసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

### తాండవ నది తాండవం

తాండవ నది పరవళ్లుకు నది పరివాహక ప్రాంతాలు వణుకు తున్నాయి. ఈనేపథ్యంలో వరద పరిస్థితిని ముందుగానే పసిగట్టి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. రెల్లికాలనికి తాండవ వరద తాకడంతో ఈప్రాంత వాసులను పునరావాస కేంద్రానికి తరలించారు. వరద బాధితులకు పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈవిషయంలో అలసత్వం చూపితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రాజుపాలెంలో ఏలేరు కాలువకు గండి పడింది. పెద్దాపురం ఆర్ డి ఒ, జాయింట్ కలెక్టర్లు గండి ప్రాంతాన్ని పరిశీలించారు. దిగేవ ప్రజలకు రైతులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే పంటపొలాలు నీట మునిగాయి. గ్రామస్తుల సహకారంతో ఇసుక బస్తాలతో గండికి గట్టు ఏర్పాటును ఏర్పాటు చేశారు.

### ఏలేరు రిజర్వాయరుకు వరద పోటు

మరోవైపు, కాకినాడ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. కోటనందూరు మండలంలో అత్యధికంగా 3.6 సెం.మీల వర్షపాతం నమోదైంది. ఏలేరు జలాశయం నిండుకుండలా మారగా.. దిగువకు 9,500 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 21 వేల క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతోంది. కిర్లంపూడి, పిఠాపురం, ఉప్పాడ, కొత్తపల్లి లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.పెద్దాపురం, సామర్లకోట మండలాలకు ముప్పు పొంచి ఉండగా.. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాకినాడ జిల్లాలో అత్యధికంగా పిఠాపురం, పత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాలకు వరదలు, భారీ వర్షాల కారణంగా నష్టం చేకూరుతోంది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది . నియోజవర్గ పరిధిలోని మాదాపురం ఎస్ సీ కాలనీ పూర్తిగా నీట మునిగింది .ప్రజలు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయమే పిఠాపురం జనసేన ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు అధికారులతో కలిసి అక్కడికి చేరుకున్నారు . పరిస్థితి సమీక్షించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరద ప్రాంతాలకు వస్తున్నారనే సమాచారంతో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది.

### వామ్మో ఫ్లాష్ ఫ్లడ్స్

విజయనగరం, విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ బలమైన గాలులు వీస్తాయని, గరిష్టంగా 70 కి.మీ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.. రానున్న రెండురోజుల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. దీంతో ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, యానాంలకు భారీ వర్షం సూచన ఉన్నట్లు తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కోస్తా జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. శ్రీకాకుళం, పార్వతిపురం మన్యం, విజయనగరం, అల్లూరి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. విజయవాడ నగరంలో మరోసారి భారీవర్షం కురుస్తోంది. దీంతో సహాయ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతోంది. ఇప్పటికే ముంపు ప్రాంతాల్లో బురదను తొలగించే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు నిత్యావసర సరకులను అందజేస్తోంది. బుడమేరు గండ్లను పూర్తిగా పూడ్చివేశారు. ఇప్పటికే రెండు గండ్లు పూడ్చివేసిన జలవనరుల శాఖ అధికారులు తాజాగా శనివారం మూడో గండిని పూడ్చివేశారు. దీంతో దిగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఆగిపోయింది. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ అక్కడికి చేరుకుని పరిశీలించారు.

### రాకపోకలకు అంతరాయం

వరుసగా కురుస్తున్న వర్షాలతో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం వేగావతి నదిపై నిర్మించిన కాజువే కొట్టుకుపోయింది. గతంలో ఓసారి పాక్షికంగా కొట్టుకుపోగా ప్రస్తుతం పూర్తిగా కొట్టుకుపోయాయి. రెండోసారి మరమ్మతులు చేపట్టారు. మళ్లీ కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలకు కీలక రహదారి ఇదే. వేగావతి నదిపై వంతెన నిర్మాణానికి గత తెలుగుదేశం ప్రభుత్వం రూ.11 కోట్ల నిధులు విడుదల చేసింది. తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ అవస్థలు ఏర్పడ్డాయి. దీనికిప్రత్యమ్నయంగా కాజువే నిర్మించారు. అది కూడా కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా బొబ్బిలి మండలంలోని ఛానల్కు గండి ఏర్పడింది. దీని వలన అరటి తోటల , వరి పేర్లు ముగిపోవడంతో రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారు.

### ఎన్టీఆర్ జిల్లా విలవిల

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో సాయంత్రం నుంచి కుండపోతగా వర్షం కురుస్తుంది. లోతట్టు ప్రాంతాలు, శివారు కాలనీలు, రహదారులు జలమయమయ్యాయి. తిరువూరు పట్టణ ప్రధాన రహదారి కాలువను తలపిస్తోంది. తిరువూరు బైపాస్ రోడ్డు కూడలి నుంచి ఫ్యాక్టరీ సెంటర్ వరకు మోకాలి లోతులో ప్రధాన రహదారిపై వర్షపు నీరు ప్రవహిస్తుంది. ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికంగా కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువన తెలంగాణ నుంచి వచ్చి చేరుతున్న వరదతో వాగుల్లో ప్రవాహం పెరిగింది. కట్లేరు, ఎదుళ్ల, విప్ల, పడమటి, గుర్రపు, కొండ, అలుగు వాగులు తిరువూరు నియోజకవర్గంలో మరోసారి పరవళ్లు తొక్కుతున్నాయి. తిరువూరు–అక్కపాలెం రహదారిలో ఇటీవల కోతకు గురైన చెరువుల కరకట్టలు, ప్రధాన రహదారి. గండ్లు పూడ్చకపోవడంతో కరకట్టలు తెగిపోతాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విశాఖలో సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికికి జ్ఞానాపురం బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. విశాఖ జిల్లాలోనూ కొండ చెరియలు విరిగి పడటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గోపాలపట్నంలోని రామకృష్ణానగర్ కాళీమాత గుడి దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడటంతో పలు ఇళ్లకు ప్రమాదం పొంచివుంది. సమాచారం అందుకున్న విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఆ ప్రాంతానికి హుటాహుటిన బయలుదేరారు. ఇళ్లలోని ప్రజలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు పంపారు. మిగతా ఇళ్లకు కూడా ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# ఎండిపోయి, కనుమరుగైన నదికి మళ్లీ ప్రాణం పోశారు.. ఎక్కడంటే..



లక్నో:20 గ్రామాలకు చెందిన సుమారు 30 వేల మంది పది నెలల పాటు చేసిన కష్టానికి ఒక నది మళ్లీ ప్రాణం పోసుకున్నది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో చోటుచేసుకున్నది. దాదాపు 20 గ్రామాల్లోని 30వేల మందికి ఆ నదిలో పారే నీరే ఆధారం. కానీ.. కబ్జాల కోరల్లో కుంచించుకుపోయింది. ఒక దశాబ్ద కాలంలో అది నది అంటే నమ్మలేని స్థితిలో ఎండిపోయింది. కానీ.. చుట్టుపక్కల గ్రామాల ప్రజల సంకల్పానికి నదీమ తల్లి సైతం ప్రణమిల్లింది. మళ్లీ నిండుగా పారింది. దీని వెనుక ఆ 30 వేల మంది ప్రజల కష్టం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలోని 20 గ్రామాలకు చెందిన సుమారు 30 వేల మంది పది నెలలపాటు కష్టించి సకర్ణి నదిని పునర్జీవింపజేశారు. ఆ నది పారే ప్రాంతాల్లో కబ్జాలన్నిటినీ తొలగించి, నదిలో పూడికను తవ్వి.. తమ ప్రాంతాలకు నీరు పారించుకున్నారు. సాయి నదికి ఉప నది సకర్ణి నది అంతిమంగా ఇది గంగా వ్యవస్థలో భాగం. అయితే.. దాని స్వాభావిక ప్రవాహాన్ని ఇరువైపులా ఆక్రమణలు దారి మళ్లించేశాయి. మిగిలిన ప్రాంతంలో పూడిక పేరుకుపోయి.. నీళ్లుపారే అవకాశం లేకుడా పోయింది. ఇది దాని సమీప ప్రాంతాల్లో వ్యవసాయంపై పెను ప్రభావం చూపింది.ఈ నేపథ్యంలో పర్యావరణ్ సేన అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన స్థానిక పర్యావరణ కార్యకర్త అజయ్ క్రాంతికారి చొరవ తీసుకోవడంతో పరిస్థితి మారిపోయింది. ఈ అంశాన్ని తొలుత జిల్లా మేజిస్ట్రేట్ నాయకత్వంలోని జిల్లా పర్యావరణ కమిటీ దృష్టికి క్రాంతికారి తీసుకెళ్లారు. నదిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. క్రాంతికారి కృషితో సకర్ణి నది పునర్జీవనను 2023, అక్టోబర్ 13న చిన్న నదుల పునర్జీవన కార్యక్రమంలో చేర్చి, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టారు. దీంతో పది నెలలపాటు ప్రజలంతా కష్టించి.. 27.7 కిలోమీటర్ల పొడవున నదిని పునర్జీవింపజేశారు.నది అసలు మార్గాన్ని కనుగొనేందుకు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఆ నది ఏయే ప్రాంతాల్లో ప్రవహించేదో స్థానికులు కూడా మర్చిపోయారంటే ఆక్రమణలు ఏ స్థాయిలో సాగాయో అర్థం చేసుకోవచ్చు. దాని మార్గాన్ని గుర్తించిన అనంతరం చుట్టుపక్కల 20 గ్రామాలకు చెందిన 30 వేల మంది నదిని పునరుద్ధరించే బృహత్కార్యంలో పాలుపంచుకున్నారు. దాదాపు పది నెలలపాటు కష్టపడ్డారు. అది వారికి నదిని పునరుద్ధరించుకోవడమే కాదు.. వారికి ఈ పది నెలలూ ఉపాధినీ అందించింది.ఈ ప్రాజెక్టు కోసం జిల్లా యంత్రాంగం 1.35 కోట్లను వెచ్చించింది. స్థానిక ప్రజల తిరుగులేని సహకారంతో సకర్ణి నదిని పునరుద్ధరించుకోవడం సాధ్యమైందని జిల్లా డెవలప్‌మెంట్ అధికారి శ్రీకృష్ణ చెప్పారు. ఇప్పుడు నది సీజనల్ వర్షాలతో స్వాభావికంగా పారుతున్నది. సమగ్ర సర్వే, విశ్లేషణతో తాము నదీ మార్గంలో ఆక్రమణను

# తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

హైదరాబాద్,అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగు తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం సోమవారం ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.16వ ఆర్థిక సంఘానికి బీఆర్‌ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించామని అన్నారు. బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ప్రస్తుత విధానం ఉంది. మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. బాగా పని చేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవు. పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవన్నారు.

## వరద ప్రాంతాల్లో శానిటేషన్‌పై దృష్టి

విజయవాడ,విజయవాడలోని పాయకపురంలో వరద ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పర్యటించారు. రైతు బజార్ రోడ్డులో వరద నీరు ఉన్న ప్రాంతాల్లో బాధితులను పరామర్శించి మంత్రి ధైర్యం చెప్పారు. పారిశుధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. శానిటేషన్‌లో భాగంగా డ్రైనేజీపై బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... పాయకాపురంలో కొన్ని ప్రాంతాల్లో నీరు ఇంకా నిల్వ ఉందని అన్నారు. రేపు సాయంత్రానికి మొత్తం నీరు తగ్గిపోతుందని చెప్పారు. నీరు తగ్గిన 24 గంటల్లోగా సాధారణ పరిస్థితి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. వరద తగ్గిన ప్రాంతాల్లో మంగళవారం నాటికి కల్లా శానిటేషన్ పూర్తి అవుతుందని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇవాళ రాత్రికి చాలా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మళ్లీ తిరిగి వర్షం రావడంతో కొంత పనులకు అంతరాయం కలిగిందని అన్నారు. డ్రైనేజ్ పనులపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నీరు నిల్వ ఉన్నప్పటికీ చెత్తను తొలగించకుంటే అంటు వ్యాధులు వస్తాయని చెప్పారు. అందుకే నీటిలో ఉన్న చెత్తను తొలగిస్తున్నామని అన్నారు. వైద్యారోగ్య శాఖతో కలిసి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.

## ఫిరాయింపులపై హరీష్ మాటలు హాస్యాస్పదం

హైదరాబాద్, పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీష్‌రావు సుద్దపూస కబుర్లు చెబుతున్నారని ప్రభుత్వ విప్ అద్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపణలు చేశారు. తెలంగాణలో పదేళ్ల పాటు ప్రజాస్వామ్యాన్ని చెరపట్టి ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు నీతులు బోధిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన మామా అల్లుళ్లు ఇప్పుడు వేమన శతకాలు వల్లెవేస్తున్నారని అద్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా బేరసారాలు చేసిన హరీష్‌రావుకు ఇప్పుడు రాజ్యాంగం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. విపక్ష శాసనసభ్యుల పక్షకు వెళ్లి ప్రలోభాలు పెట్టి, బెదిరించి చేర్చుకున్న రోజులను హరీష్‌రావు మర్చిపోయినట్లున్నారని మండిపడ్డారు. రాజ్ భవన్‌లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలతో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించినప్పుడు రాజ్యాంగ స్ఫూర్తి ఎటు పోయిందని హరీష్‌రావును ప్రశ్నించారు. 'అప్రజాస్వామ్యం అంటు ఇప్పుడు గగ్గోలు పెడుతున్న హరీష్‌రావు... మీ మామ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంటే ఏం చేశావని అద్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు.తెలంగాణలో ప్రతిపక్ష పార్టీల గొంతులను పిసుకుతుంటే చప్పట్లు కొట్టింది నువ్వు కాదా...? ప్రజాసంఘాలను కేసీఆర్ ఖతం చేస్తుంటే పక్కనుంచి నువ్వు చేసిన భజన ఎవరికి తెలియదనుకు ంటున్నావ..? అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటే వెకిలి నవ్వులు నవ్వింది నువ్వు కాదా హరీష్ రావు....? సిగ్గు , లజ్జా లేకుండా పార్టీ ఫిరాయింపుల గురించి, కోర్టు తీర్పుల గురించి మాట్లాడుతావా... నీకు ఆత్మసాక్షి ఉందా..?వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రకు పోయినట్టు హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతల తీరు ఉందని అద్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. ఉప ఎన్నికలు వస్తాయని హరీష్‌రావు ఆనందపడు తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పినా నీకు, నీ మామకు సిగ్గు రాలేదా..? మళ్లీ నీకు ఉప ఎన్నికలు కావాలా....? తెలంగాణ ప్రజలు మరోసారి కర్రు కాల్చి వాత పెడతారు జాగ్రత్త. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కే జనం జేజేలు కొడతారు. పార్టీ ఫిరాయింపులపైన తెలంగాణ హైకోర్టు తీర్పును గౌరవిస్తాం. మా స్పీకర్ ఖచ్చితంగా నిర్ణయం తీసుకుంటారని మాజీ మంత్రి హరీష్‌రావుకు అద్లూరి లక్ష్మణ్ వార్నింగ్ ఇచ్చారు.

## బ్యాలెన్స్ చేయగలరా ?

హైదరాబాద్,కాంగ్రెస్ సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌కు పార్టీ హైకమాండ్ కొత్త పీసీసీ బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆయనకు పార్టీలో సవాళ్లు ఎదురుకానున్నాయి. ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో పార్టీ నాయకులు, కేడర్ల మధ్య పటిష్టంగా సమన్వయం చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకు పీసీసీ చీఫ్ ఖర్గేగా కో ఆర్డినేట్ చేయాల్సి ఉంటుంది. పార్టీకీ, ప్రభుత్వానికి మధ్య మెరుగైన సంబంధాలు నిర్మించడం, అలాగే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయించాల్సి బాధ్యత పీసీసీ చీఫ్‌కే ఉంటుంది. ఏ చిన్న సమస్యలు వచ్చినా, కమ్యూనికేషన్ గ్యాప్ వచ్చినా పార్టీలో సమస్యలు ఉత్పన్నమయ్యే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం సీనియర్ నేతలు మంత్రులుగా ఉన్నారు. వాళ్లకు కూడా పార్టీలో ప్రాధాన్యత కేటాయించాలి. పార్టీలో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ కమిటీలు పనిచేస్తున్నాయి. ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్‌తో పాటు విద్యార్థి విభాగాలను కూడా ఉన్నాయి. మొత్తంగా పార్టీలో ఉన్న కార్యకర్తలు, నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత పీసీసీ అధ్యక్షుడిపై ఉంటుంది.గతంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి పనిచేసిన సంగతి తెలిసిందే. ఆయన తన బాధ్యతను సమర్థవ తంగా నిర్వహించారు.. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారనే టాక్ ఉంది. కాబట్టి ఇప్పుడు పార్టీ స్థాయి పెరిగిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మహేష్ కుమార్ గౌడ్‌పై ఉందని పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. గతంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం తనకు కలిసొస్తుందని మహేష్ కుమార్ గౌడ్ చెబుతున్నారు. అలాగే తన పీసీసీ బాధ్యతను కూడా విజయవంతంగా నిర్వహిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

అతి పెద్ద సవాల్

కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరికొన్ని రోజుల్లో పెద్ద ఛాలెంజ్ ఎదురుకానుంది. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక సంస్థల్లో అత్యధికంగా అధికార పార్టీ సభ్యులు గెలిపించేందుకు కొత్త పీసీసీ చీఫ్ బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు పార్టీలో టికెట్ల కేటాయింపుల్లో కూడా అసంతృప్తి లేకుండా చూడాల్సి ఉంటుంది. అయితే మంత్రులతో పాటు పార్టీలోని సీనియర్ నాయకులు తమ అనుచరులనే స్థానిక సంస్థల్లో దించేందుకు పార్టీపై ఒత్తిడి తీసుకొస్తుంటారు. ఇలాంటి సమయంలో పీసీసీ, ప్రభుత్వంలోని కీలక నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదుర్చాల్సిన అవసరం ఉంది. విపక్ష నాయకుల ఛాన్స్ ఇవ్వకుండా పార్టీ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం జరగకుండా ఎప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. అలాగే పార్టీ నామినేటెడ్ పదవులు, మండలి వర్గ విస్తరణ, పార్టీ కమిటీలు వంటి వాటిలో కూడా పీసీసీ అధ్యక్షుడు తన అభిప్రాయాలు చెప్పాల్సి ఉంటుంది. అలాగే నేతలు అసంతృప్తికి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు.ఇదిలాఉండగా.. మరోవైపు బీజేపీ కూడా రాష్ట్రంలో ఓటు శాతాన్ని క్రమంగా పెంచుకుంటోంది. ఇటీవల పార్లమెంట ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సమానంగా 8 సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీంతో బీజేపీ ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉ

# ముస్లింలపై ఎందుకంత ఆగ్రహం?

అస్సాం:ముస్లింలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ బాహాటంగా ముస్లింలను తూర్పారబట్టడం అనేక మందిని, ముఖ్యంగా ప్రజాస్వామిక, సెక్యులర్ భావాలు గల వ్యక్తులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. అధికార బిజెపికి ప్రముఖ ప్రచారకర్త, ప్రధాని నరేంద్ర మోడీకి అత్యంత ప్రియతమ ముఖ్యమంత్రుల్లో ఒకడైన హిమంత బిశ్వశర్మ అస్సాంలో సమస్యలన్నింటికీ ముస్లింలే కారకులని ఆరోపిస్తున్నారు. గౌహతి నగరంలో వరదలు, బాల్య వివాహాలు, బహు భార్యత్వం, నిరుద్యోగిత, మదకద్రవ్యాల వినియోగం, వేగంగా జనాభా పెరుగుదల, ఇతర నేరాలతో సహా అన్ని సమస్యలకు ముస్లింలదే బాధ్యత అని ఆయన ఆరోపిస్తున్నారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ముస్లింలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఆయన వారిని మియాలుగా గుర్తించారు, అస్సాంపై ఆధిపత్యానికి ముస్లింలను అనుమతించబోనని స్పష్టం చేశారు. శాసనసభలో శుక్రవారం ప్రార్థనల కోసం రెండు గంటల విరామాన్ని రద్దు చేసే తీర్మానాన్ని అస్సాం శాసనసభ ఆమోదించింది. ఆ విరామం రద్దు చేయబడిన విధానం అని, దానిని చేశామని శర్మ చెప్పారు. దీని తరువాత పని గంటలు పెరుగుతాయని, మరింతగా పని జరుగుతుందని ఆయన చెప్పారు. అయితే, బిజెపి మిత్రపక్షాలు, ఫెడరల్ ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షాలైన జనతాదళ్ (యునైటెడ్) (జెడియు), లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి) కూడా ముఖ్యమంత్రి శర్మను విమర్శించవలసి వచ్చింది. శాసనసభలో శుక్రవారం ప్రార్థనల కోసం రెండు గంటల విరామం రద్దుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అవి తూర్పారబట్టాయి.అస్సాంలో బెంగాలీ మాట్లాడే ముస్లిం కార్మికులపై దౌర్జన్యం, బెదిరింపు ఆరోపణలకు సంబంధించి తూర్పు అస్సాం చరాయిదేవ్ జిల్లాకు చెందిన బిజెపి నాయకుడు మయూర్ బోర్గోహెయిన్‌పై ఆగస్టు 26న ఒక ఎఫ్‌ఐఆర్ నమోదు అయింది. పశ్చిమ అస్సాంలోని బార్‌పేట జిల్లాకు చెందిన ఆ కార్మికులను చరాయిదేవ్‌లో ఒక నైపుణ్యం అభివృద్ధి కేంద్రం నిర్మాణం కోసం బోర్గోహెయిన్ నియమించారు. తాము పదే పదే గుర్తు చేసినప్పటికీ రూ. 15 లక్షల మేరకు వేతన బకాయిలను బోర్గోహెయిన్ చెల్లించలేదని కార్మికులు. ముఖ్యమంత్రి వివాదస్పద కాంట్రాక్టర్, బిజెపి నేత మయూర్ బోర్గోహెయిన్‌కు దన్నుగా నిలిచి, బెంగాలీ మాట్లాడే మియా ముస్లింలను పని కోసం అస్సాంకు రానివ్వబోమని బెదరించారు. నాగవ్ ధింగ్‌లో 14 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారం చేసిన విషాద ఘటన తరువాత అస్సాంలో ప్రతిచోటా హిందూ అస్సామీయులు 'ముస్లిం కుట్ర, దురుద్దేశాలబారిన పడుతున్నార'ని గుర్తించారు.ఆ నిందితులు ముగ్గురిలో ఒకరు ముస్లిం కాగా, మరి ఇద్దరి పేర్లను పోలీసులు వెల్లడించలేదు. 2024 మే నుంచి మహిళలు, కొన్ని ఇతర వర్గాలపై పెరుగుతున్న నేరాలకు ముస్లింలే కారకులని బిశ్వశర్మ ఉత్పత్తులు. బిజెపి నేతలు, ముఖ్యంగా అస్సాం ముఖ్యమంత్రి స్వయంగా ముస్లింలకు వ్యతిరేకంగా సాగిస్తున్న ఈ రాష్ట్రంలో ముస్లింలకు వ్యతిరేకంగా సెంటిమెంట్లు పెరుగుతున్నాయి. పైన పేర్కొన్న సామూహిక అత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు తఫికుల్ ఇస్లాం అలియాస్ తఫజ్జుల్ పోలీస్ కస్టడీలో మరణించడం మిస్టరీగా ఉంది. ఎందుకంటే రాష్ట్రంలో పోలీస్ ఎన్‌కౌంటర్లలో మరణాలు, కస్టడీలలో మరణాలు పెరుగుతున్నాయి. అటువంటి ఎన్‌కౌంటర్లలో మృతులు చాలామంది ముస్లిం యువకులే.అస్సాం ముఖ్యమంత్రి ముస్లింలను రాక్షసులుగా చిత్రించే యత్నం చేయడమే కాకుండా ముస్లింలపై విమర్శలు, బెదిరింపులకు మొత్తం రాష్ట్ర శాసనసభను ఉపయోగించుకున్నారు. ముస్లింలకు శుక్రవారం రెండు గంటల విరామాన్ని రద్దు చేయడంతో పాటు అస్సాం శాసనసభ ఆగస్టు 28న ముస్లిం వివాహాలు, విడాకుల నిర్బంధ నమోదు బిల్లు 2014ను ఆమోదించింది. ఆ ప్రతిపాదిత చట్టం లక్షలు 'బాల్య వివాహాలు', 'వ్యక్తుల సమ్మతి లేని వివాహాల' నివారణ. 'బహు భార్యత్వం కట్టడి'. ఖాజీలు ముస్లింల వివాహాలను రిజిస్టర్ చేయడానికి ఉపయోగించే 1935 నాటి అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల చట్టాన్ని రద్దు చేసింది. ఇక మీదట ముస్లిం వివాహాలు అన్నిటినీ జిల్లా వివాహ ఒప్పందనే రిజిస్టర్ చేయవలసి ఉంటుంది.వివిధ మతవర్గాలకు చెందిన భారత పౌరులు అందరి వివాహం చేసుకున్న వారి రాష్ట్రాల్లోని వివాహ కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్టర్లు చేయబడ్డారు సుప్రీం కోర్టు 200



మంది సీమ వెర్సలు 6 రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అనేక రాష్ట్రాలు ఆ తరువాత అన్నిరకాల వివాహాలను తప్పనిసరిగా రిజిస్టర్ కోసం బిల్లును ఆమోదించాయి. మతంతో నిమిత్తం లేకుండా అన్ని వివాహాల తప్పనిసరి తప్పనిసరి కోసం సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఒక చట్టాన్ని చేయడానికి బదులు ప్రభుత్వం ఆశ్చర్యకరంగా కొత్త చట్టం చేయడం అన్ని ముస్లిం వివాహాలను ప్రాధికార సంస్థ ద్వారా తప్పనిసరిగా నమోదు జరిగేలా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం హిందువులతో సహా ఇతరులను అటువంటి చట్టం నుంచి మినహాయించింది. ఇప్పుడు ముస్లింలను మినహాయించుకోవచ్చు హిందువులు, ఇతర మతవర్గాలు అస్సాంలో పౌర అధికారులు లేకుండా వివాహాలు జరిపించండి.విలేకరుల గోష్ఠిలో తనను ఒక కీలక ప్రశ్న వేసిన జర్నలిస్ట్ పేరును అస్సాం ముఖ్యమంత్రి అడిగారు. ఆ జర్నలిస్ట్ ఒక ముస్లిం అని తెలిసిన మీదట అతని ముస్లింలు అస్సాంలో జీవించనిస్తారా అంటూ ముఖ్యమంత్రి కేకలు వేయసాగారు. అస్సాం సరిహద్దులో మేఘాలయలో ఒక కొండపై నిర్మించిన మేఘాలయ సైన్స్, టెక్నాలజీ విశ్వవిద్యాలయం (యుఎస్‌టిఎం)పై బిశ్వశర్మ విరుచుకుపడ్డారు. ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, యజమాని మహబూబుల్ హక్.. బెంగాలీ మాట్లాడే ఒక అస్సామీ. విశ్వవిద్యాలయం నిర్మాణంకోసం కొండను కొట్టివేసినందున అది అస్సాంలో వరదలకు కారణమైందని అస్సాం ముఖ్యమంత్రి. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ముందు నుంచే గౌహతిలో వరదలు ఉన్నాయి. ఆ విశ్వవిద్యాలయాన్ని విద్యలో అత్యుత్తమ విశిష్టతకు సంబంధించిన అధికారులు పెద్ద ర్యాంకు అయినప్పటికీ అక్కడ ఉత్తీర్ణులైన విద్యార్థులు అస్సాంలో ఏ ఉద్యోగాన్నీ పొందబోరని శర్మ చెప్పారు.ముస్లింలపై పరుష పదజాలంతో విమర్శలు చేయడంలో యుపి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు బిజెపి సీనియర్ నేతలను హిమంత బిశ్వశర్మ మించిపోయారు. యోగికి చైనీస్ వెర్షన్ శర్మ అని ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ చేసిన వ్యాఖ్య బిజెపిని ఆగ్రహానికి గురి చేసింది. అయితే, శర్మ ప్రధాని మోడీ స్ఫూర్తితోనే పైకి వచ్చారు. హ్యూమన్ రైట్స్ వాచ్ ('ఆర్‌డబ్లు) ఆయన హెచ్‌హెచ్ ప్రసంగాలను గుర్తించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉండగా మోడీ చేసిన 173 ప్రసంగాల్లో 110 ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలతో కూడుకున్నవని నివేదించింది. వార్తాపత్రికలు, టివి చానెళ్లు, డిజిటల్ మీడియా దానిని ప్రచారం చేస్తున్నారు. ఇది సమ్మతనీయం కాదని చాలా కొద్ది మంది అన్నారు. అటువంటి విద్వేష ప్రసంగాలు ముస్లింలపై దౌర్జన్య సంఘటనలకు దారి తీశాయి. అటువంటి విద్వేష ప్రసంగాలు, ముఖ్యంగా బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు చేసినవి విపరిణామాలకు దారి తీస్తుంది.మెజారిటీ వర్గాన్ని ఆకట్టుకోవడానికే ముస్లింలను అస్సాం ముఖ్యమంత్రి లక్ష్యం చేసుకుంటున్నారు. అస్సాం రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2026 ప్రథమార్ధంలోనే. మతపరంగా విభజిత రాజకీయాలతో మినహా ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇతర అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ప్రజా సంబంధిత అంశాలు అస్సాం ముఖ్యమంత్రికి, రాష్ట్ర బిజెపికి లేవు. తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలకు జనాదరణ పెరుగుతున్నదన్నది ఆయనకు తెలుసు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేక వైఖరి అస్సాంలో గత పార్లమెంటరీ ఎన్నికల్లో తేటతెల్లమైంది. అత్యంత తీవ్రస్థాయిలో కటువైన రాజకీయ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠను, ప్రభుత్వ ప్రతిష్ఠను శాంతి కాముకులైన, ప్రజాస్వామ్యప్రియులైన ప్రజల దృష్టిలో దెబ్బ తీశాయి.

# హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ షరతులు ఇవే!



హర్యానా:ఒకవైపు హర్యానా అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నప్పటికీ ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆప్ మధ్య సీట్ల సర్దుబాటు ఇంకా ఒక కొలిక్కిరాలేదు. పోటీచేసే స్థానాల విషయంలో రెండు పార్టీలు పట్టువీడకపోవడంతో పొత్తులు ఖరారు కాలేదు. వాస్తవానికి రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరిందని ఆదివారం వార్తలు వచ్చినా, రెండు పార్టీల నుంచి అధికారికంగా ప్రకటన మాత్రం రాలేదు. ఐదు సీట్లలో పోటీ చేసేందుకు ఆప్ అంగీకరించిందని ఆ వార్తల సారాంశం. ఈ నేపథ్యంలో ఆప్ ఎంపీ రాఘవ్ ఛద్దా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రెండు పార్టీలు తమ వ్యక్తిగత ఆకాంక్షలను పక్కనపెట్టి చేతులు కలిపేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయని రాఘవ్ ఛద్దా చెప్పారు. చర్చలు ఇంకా ఒక కొలిక్కి రానప్పటికీ.. సానుకూలంగా సాగుతున్నాయని తెలిపారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు లాభం కలగని పక్షంలో తాము పొత్తుకు దూరంగా ఉంటామని రాఘవ్ ఛద్దా ప్రకటించారు. 'చర్చలు సానుకూల వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఐక్యతను, హర్యానా ప్రజల డిమాండ్లకు ప్రాధాన్యం ఇస్తూ.. కలిసి ఎన్నికలకు వెళ్లేందుకు గట్టి ప్రయత్నాల్లో ఉన్నాం. పార్టీపరంగా, అభ్యర్థుల వ్యక్తిగత ఆకాంక్షలను పక్కనపెట్టి చర్చలు నిర్వహిస్తున్నాం' అని రాఘవ్ ఛద్దా చెప్పారు.హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న పోలింగ్ నిర్వహించనున్నారు. నామినేషన్ల దాఖలుకు సెప్టెంబర్ 12 ఆఖరు తేదీ. ఈ ఎన్నికల్లో ఆప్ పది సీట్లు అడుగుతుంటే.. ఏడు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్టు తెలుస్తున్నది. దీనితోపాటు ఆప్‌తో కలిసి ఎన్నికలకు వెళ్లే విషయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంలో కొంత అసమ్మతి ఉన్నట్టు చెబుతున్నారు. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీకి ముందే మేం ఒక నిర్ణయం తీసుకుంటాం. ఉభయులకు లబ్ధి కలగని పక్షంలో మేం దానిని (పొత్తును) వదిలేస్తాం. చర్చలు జరుగుతున్నాయి. మంచి చర్చలు కొనసాగుతున్నాయి' అని ఛద్దా తెలిపారు.ఇదిలా ఉంటే.. హర్యానా ఎన్నికలకు కాంగ్రెస్ తన తొలి జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్‌లో ఇటీవలే చేరిన రెజ్లర్ వినేశ్ ఫొగట్.. జులానా నుంచి పోటీచేయనున్నారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా తన గఢీ సంప్లా కిలోయి సీటు నుంచి పోటీకి దిగుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ పార్టీలు ఢిల్లీ, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల్లో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో హర్యానా నుంచి ఆప్ రాష్ట్ర అధ్యక్షుడు సుశీల్ గుప్తా ఒక్కరే పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి నవీన్ జిందాల్ చేతిలో ఓడిపోయారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో గట్టిగా పోటీనిచ్చేందుకు ఆప్ సిద్ధంగా ఉన్నదని ఇటీవల గుప్తా వ్యాఖ్యానించారు.

పొత్తు చర్చలు సాగుతుండగానే.. కాంగ్రెస్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ షాక్! హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ మధ్య చర్చలు కొనసాగుతుండగానే.. మరోవైపు ఆప్ నేతలు 20 మంది పేర్లతో జాబితాను ప్రకటించడం సంచలనం రేపింది. సీట్ల సర్దుబాటులో భాగంగా ఆప్ పది సీట్లు కోరుతుంటే.. కాంగ్రెస్ మాత్రం ఏడు సీట్లు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిందని సమాచారం. అయితే.. మరిన్ని సీట్ల కోసం పట్టుబడుతున్న ఆప్.. చర్చలు తేలకముందే 20 సీట్లకు జాబితా విడుదల చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. కలాయత్ నుంచి అనురాగ్ ధన్‌ధా, ఉచానా కాలా నుంచి పవన్ ఫాజీ, భివానీ నుంచి ఇందు శర్మ, రోహతక్ నుంచి బీజేంద్ర హూడాలను ఆప్ బరిలో దింపింది.

### పార్టీలు మారడం ప్రజాస్వామ్య విరుద్ధం

హైదరాబాద్, తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సీఎం, మంత్రులు ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు తప్పితే.. ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు ఢిల్లీకి గులాములుగా మారారని ఎద్దేవా చేశారు. ప్రజావైద్యం పూర్తిగా పడకేసింది, పేదలు చదువుకునే గురుకులాలను నిర్వీర్యం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను తెరపైకి తెచ్చారు. చట్టం చేయకుండా జీవో ద్వారానే హైడ్రాను నడుపుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టి బస్సుల సంఖ్యను తగ్గించారు. రైతుబంధు రాక, రుణమాఫీకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో 400 మందికిపైగా రైతులు చనిపోయారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ చేసిన మోసానికి సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే తార్కాణం. ఫసల్ బీమా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది.. కానీ ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తట్లేదు.

# ప్రకాశం గేట్లకు మరమ్మత్తులు పూర్తి

విజయవాడ,ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్ల మరమ్మతు పనులు పూర్తయ్యాయి. కేవలం 5 రోజులలోపే మూడు గేట్ల వద్ద భారీ కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేయడం జరిగింది. 67, 69, 70 గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల వద్ద ఇంజనీర్లు మరమ్మతు పనులు పూర్తి చేశారు. దెబ్బతిన్న వాటి స్థానంలో స్టీల్‌తో తయారు చేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ చీఫ్ అడ్వైజర్ కన్నయ్య నాయుడు మార్గదర్శనలో కౌంటర్ వెయిట్లు ఏర్పాటు పూర్తయ్యాయి. బెకెమ్ ఇన్ ఫ్రా సంస్థ గేట్ల మరమ్మతులు చేపట్టి పూర్తి చేసింది. రేయింబవళ్లు పనిచేసిన సిబ్బంది, ఇంజినీర్లు, అధికారులను కన్నయ్య సన్మానించారు. మార్గదర్శనం చేసిన కన్నయ్యను తిరిగి ఇంజినీర్లు, అధికారులు సన్మానించారు.ఈ సందర్భంగా కన్నయ్య మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు సహకారం, ప్రోత్సాహంతోనే పనులు వేగంగా పూర్తి చేశామన్నారు. గేట్లు మరమ్మతు పనులు శరవేగంగా చేశామని.. ప్రస్తుతం ఆ మూడు గేట్లూ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. రైతులకు నష్టం జరగకూడదనే రేయింబవళ్లు కష్టపడి పని చేసి పూర్తి చేశామని నాయుడు వెల్లడించారు. అంతేకాదు.. ఏపీలో లక్షలాది ఎకరాల్లో ఉన్న పంట పొలాలను రక్షించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇదిలా ఉంటే.. ప్రకాశం బ్యారేజీకి పూర్తి అయిన విరిగిపోయిన కౌంటర్ వెయిట్ తొలగించడం జరిగింది. దగ్గరుండి పనులను నిపుణుడు కన్నయ్య పర్యవేక్షణలో ఈ పనులు జరిగాయి. కాగా.. రేపటి నుంచి బోట్లు తొలగింపు ప్రకీయను అధికారులు ప్రారంభించనున్నారు. ఇదిలా ఉంటే.. ప్రకాశం బ్యారేజీను పడవలు ఢీ కొట్టిన ఘటనలో పోలీసులు మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. ఈ మూడు కేసుల్లో నిందితులుగా ఉషాద్రి, కోమటి రామ్మోహనరావులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఇద్దరినీ సోమవారం సాయంత్రం విజయవాడ కోర్టులో పోలీసులు హాజరు పరిచారు. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్రకాశం బ్యారేజ్ బోట్ల విషయంలో కుట్రకోణం ఉందన్నారు. విచారణ జరుగుతోంది.. ఇప్పటికే ఇద్దరిని అరెస్ట్ చేశామని హోం మంత్రి చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో కూర్చుని మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎంతోమంది దాతలు సహాయం చేస్తున్నారని.. వాటర్ ప్యాకెట్ కూడా ఇవ్వనోళ్లు మాట్లాడడం విడ్డూరం ఉందని విమర్శకులు, వైసీపీ నేతలకు స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి సమయంలో కూడా బెంగళూరు వెళ్లారని మంత్రి అనిత ఒకింత వ్యంగ్యంగా మాట్లాడారు.

## సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం

కాకినాడ,సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో పర్యటించిన పవన్.. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై కలెక్టర్‌తో మాట్లాడారు. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. బుడమేరు గురించి మాట్లాడుతూ.. బుడమేరు ఆక్రమణకు పాల్పడిన వారితో మాట్లాడాలి. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది. నదులు, వాగుల ప్రాంతాల్లోని కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలని పవన్ అన్నారు.ఏలేరు వరద ముంపు కారణంగా గొల్లప్రోలులో నీట మునిగిన జగనన్న కాలనీ , పంట పొలాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డవాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. పడవలో వెళ్లి ముంపు ప్రాంతాలను పవన్ పరిశీలించారు. సుద్దగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ స్థానికులకు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారన్నారు. ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామన్నారు. ప్రజల బాధలు స్వయంగా పరిశీలించేందుకే ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని చెప్పారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని.. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానని పవన్ పేర్కొన్నారు.బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారని ఆయన అన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని పవన్ చెప్పుకొచ్చారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయని పవన్ కల్యాణ్ వెల్లడించారు. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్త సమయం పట్టొచ్చని.. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పార్టీ మారిన వారికి చెంపపెట్టు

సూర్యాపేట, బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన ద్రోహులకు చెంప పెట్టులా హైకోర్టు తీర్పు వచ్చింది. ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టు తీర్పు ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా అడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆ బోట్లపై అనుమానాలేందుకంటే..?



విజయవాడ:కృష్ణమ్మ వరద పోటెత్తి ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రమాదకరంగా ప్రవహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఐదు బోట్లు కొట్టుకు వచ్చి బ్యారేజీ గేట్లు ఢీకొన్న సంఘటనను తేలిగ్గా తీసుకోరాదని, ఆ బోటు యజమానులను అరెస్టు చేసి విచారించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అనవసరంగా విచారణ పేరుతో కాలయాపన చేయకుండా బోటు యజమానులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య సైతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసలు భారీ వరద సమయంలో బోట్లు కొట్టుకు వచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీ కొనడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. మంత్రి నిమ్మల రామానాయుడు అయితే ఆ సంఘటన ప్రమాదవశాత్తు జరగలేదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అసలు ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొన్న ఘటనపై అనుమానాలు రేకెత్తడానికి ప్రధాన కారణం ఆ సంఘటన జరిగిన సమయంలో అక్కడ అసాధారణ పరిస్థితులు ఉండటమే. ఏమిటా అసాధారణ పరిస్థితులు అంటే వరదలో కొట్టుకు వచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొన్న ఐదు బోట్లలో మూడు ఒకదానికి ఒకటి కట్టేసి ఉన్నాయి. ఈ విధంగా బోట్లను కట్టేయడం జరగదు. ఎందుకంటే వరదల సమయంలో ఏ బోటుకు ఆబోటును అయితేనే లంగరు వేస్తారు. ఒక వేళ కొట్టుకుపోతే ఒక బోటు కొట్టుకుపోతుంది. మిగిలినవైనా మిగులతాయి. ఇలా కట్టివేయడం వల్ల ఒకబోటు కొట్టుకుపోతే మిగిలిన బోట్లు కూడా దానితో పాటే కొట్టుకుపోతాయి. ఇలా అసాధారణంగా మూడు బోట్లను ఒక్కటి కట్టేయడంతో మూడూ కలిసి కొట్టుకుపోయి ప్రకాశం బ్యారేజీ గేట్లకు నష్టం చేకూర్చాయి.ఇక బోట్ల విషయంలో అనుమానాలు బలంగా వ్యక్తం కావడానికి మరో కారణమేంటంటే.. ఆ బోట్లను బల హీనమై ప్లాస్టిక్ తాడుతో లంగర్ వేయడం. సాధారణంగా వరదల సమయంలో అలాంటి బలమైన ప్లాస్టిక్ తాడుతో బోట్లను ఎవరూ కట్టేయరు. అంతే కాకుండా భారీ వరదలకు సంబంధించి స్థానికంగా జారీ చేసిన హెచ్చరికలను కూడా బోటు యజమానులు పట్టించుకోకపోవడాన్ని బట్టి చూస్తే కావాలనే వాటిని ప్రవాహంలో కొట్టుకుపోయి బ్యారేజీ గేట్లను ఢీకొట్టాలన్న కుట్ర ఉందని అనిపించడం లేదు. వాస్తవానికి ఆ బోట్లను గొల్లప్రోలు గ్రేవ్ యార్డ్ వద్ద కట్టేశారు.దీంతో అవి ప్రవాహానికి కొట్టుకుపోయి ప్రకాశం బ్యారేజీ గేట్లను బలంగా ఢీకొన్నాయి. ఆ బోట్ల యజమానులకు వైసీపీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయా లేదా ఆ బోట్లకు వైసీపీ రంగులు వేసి చూస్తుంటే నేతలు వారి అనుచరులకు ఈ ఘటనతో ప్రమేయం ఉందని భావించాల్సి వస్తోంది.ప్రజా భద్రత, బ్యారేజీకి నష్టం వాటిల్లే విధంగా ఈ సంఘటనపై ఇప్పటికే పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే బోటు యజమానులను వెంటనే అరెస్టు చేసి విచారించాలన్న డిమాండ్ జోరందుకుంది. ఒక పక్క బుడమేరు ముంపు, మరో పక్క కృష్ణానదిలో గతంలో ఎన్నడూ లేని విధంగా 12 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం, ఇంకో పక్క భారీ వర్షంతో బెజవాడ గజగజ వణుకుతుంటే.. ఎలాంటి భద్రతా లేకుండా, అత్యంత నిర్లక్ష్యంగా బోట్లను నదిలో ఉంచిన బోటు యజమానుల నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రం ఉపేక్షించరాదని అంటున్నారు. అంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి శిక్ష పడాల్సిందే. అలా కాకుండా ఈ ఘటన వెనుక నిర్లక్ష్యం కాకుండా కుట్ర ఉంటే వాళ్లను ఉరి తీసినా పాపంలేదంటున్నారు. ఆ బోట్ల ధాటికి బ్యారేజీ గేట్ల కౌంటర్ వెయిట్లు మాత్రమే దెబ్బతిన్నాయి కనుక సరిపోయింది కానీ, అదే బ్యారేజీ దిమ్మలు ధ్వంసమై ఉంటే ఎంత ప్రమాదం జరిగేదన్నది ఊహకే అందనంత భయంకరంగా ఉంటుందని అంటున్నారు.

# హైడ్రా పరిధి పెంపు?

హైదరాబాద్,హైడ్రాను రీజినల్ రింగ్ రోడ్ వరకు విస్తరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటి వర కు హైడ్రా విస్తరిత ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్ లోపలి వరకు మాత్రమే ఉన్నది. అ యితే, హైడ్రా ఏర్పడిన తర్వాత అక్రమనిర్మాణాదారుల చిట్టా బయటపడటం, చెరువుల్లోకి వచ్చే నిర్మాణాలను తొలగించడం, చెరువుల్లో నిర్మాణాలంటే భయపడే పరిస్థి తి ఇటు నిర్మాణాదారుల్లోనూ, అటు కొనుగోలు దారుల్లోనూ వచ్చిందనేది ప్రభుత్వం భావిస్తున్నట్టు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రేటర్ పరిధిలో ఇక ముందు చెరువుల్లోకి నిర్మాణాలు వస్తే ఎప్పటికైనా ప్ర మాదమనేది ప్రజల్లో ఏర్పడిందనీ, ఇక ముందు ఔటర్ వెలుపల కూడా చెరువుల ను పరిరక్షించాలంటే హైడ్రా అక్కడ వరకు ఉండాలనే నిర్ణయంతో ప్రభుత్వం ఉన్నట్టు హైడ్రా అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజల్లోనూ మార్పు వస్తుందనీ, నీటి వనరులు ఉన్న చోట ఇండ్లు కొనుగో లు చేయాలంటే ముందుగా అన్ని అనుమతులు ఉన్నాయా? లేవా? ఎఫ్‌టిఎల్, బఫ ర్ జోన్లలోకి వస్తాయా.? అనేది కూడా స మగ్రంగా సమాచారం సేకరించిన అనంతరమే కొనుగోలు చేసే పరిస్థితులు నెలకొన్నాయి.దీఇని వెనుక హైడ్రా చర్యలే కీలకపాత్ర పోషించాయని ప్రభుత్వం భావించి రీజినల్ రింగ్ రోడ్ వరకు హైడ్రాను విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ప్రచారంలోకి వచ్చింది. హైడ్రా రంగ ప్రవేశంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులపై ప్రజల్లో పెనుమార్పు వచ్చిందనీ, ఈ నేపథ్యంలోనే హైడ్రాను రీజినల్ రింగ్ రోడ్ వ రకు విస్తరించి ఔటర్ వెలుపల ఉన్న చెరువులను కాపాడే దశగా ప్రభుత్వం స్టెప్ తీసుకోనున్నట్టు సమాచారం ఓఆర్ఆర్ పొడవు 158 కి.మీ.లుగా ఉంటే రీజినల్ రింగ్ రోడ్ పొడవు 340 కి.మీ.లుగా ఉన్నది..ఔటర్ లోపలి వైపున 455 చెరువులు ఉన్నాయి. వీటిల్లో హైడ్రా చేపట్టిన కూల్చివేతలు సంచలనంగా మారాయి. ఇంకా చర్యలు తీసుకోవడం జరుగుతూనే ఉన్నది. ఇప్పట్లో గ్రేటర్ పరిధిలోని చెరువుల వైపు అక్రమార్కులు తొంగిచూసే పరిస్థితి లేదనేది స్పష్టమవుతున్నదని ప్రభుత్వ భావన. ఔటర్ వెలపల ఉన్న చెరువులు 2402గా ఉన్నాయి. వీటిపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టినందున హైడ్రాను విస్తరించాలని నిర్ణయించింది. దీంతో హైడ్రా పరిధిలోకి మొత్తం చెరువులు 2852గా రానున్నాయి.ఈ చెరువుల్లోకి నిర్మాణాలు రాకుండా చేస్తే చాలు వాటిని కాపాడినట్టేననేది అధికార వర్గాల్లోని అభిప్రాయం.హైడ్రాను విస్తరిండం వల్ల




చెరువుల ఉనికిని కాపాడాలని ప్రభుత్వం భావిస్తుందని అధికారులు వెల్లడించారు. 2852 చెరువుల చర్యలపై ఇప్పుడే దృష్టిసారిస్తే రానున్న రోజుల్లో కబ్జాలు మరింత తగ్గుముఖం పడుతాయనేది రాష్ట్ర ముఖ్యమంత్రి భావిస్తున్నట్టు సమాచారం. దీనికి తోడు చెరువుల్లోకి వచ్చి చేరుతున్న మురుగునీటిని కూడా అరికట్టే అవకాశాలున్నాయనే భావనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

### పాత తేదీల్లో అనుమతులకు..అక్రమార్కులకు చెక్

భూవినియోగం పెరుగడం, భూములకు విపరీతంగా డిమాండ్ రావడంతో అక్రమార్కులు చెరువులను చెరబడుతున్నారేది బహిరంగ రహస్యం. పాత తేదీల్లో, గ్రామపంచాయితీల నుంచి భవన నిర్మాణ అనుమతులు తీసుకుని యదేచ్ఛగా చెరువుల్లోకి చొచ్చుకుని వస్తూ నిర్మాణాలు సాగిస్తున్న విషయం హైడ్రా ప్రవేశంతో వెలుగులోకి వచ్చింది. ఈతరహాలోనే పాత తేదీల్లోని అనుమతులతో చెరువుల్లో నిర్మాణలు చేపట్టాలంటేనే జంకాల్సిన పరిస్థితులను తీసుకువచ్చేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పరిధిని విస్తరించాలని నిర్ణయించినట్టు తెలిసింది. గండిపేట్‌లో, మల్లంపేట్ కత్వాలోనూ పాత తేదీల్లో, గ్రామపంచాయితీల గడువు ముగిసిన అనంతరం కూడా పాత తేదీల్లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం వల్ల చెరువుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందనీ ప్రభుత్వం యోచన. ప్రస్తుతం ఔటర్ వెలుపల 2402 చెరువులు ఉన్నాయి. వీటిల్లోకి నిర్మాణాలు లేఅవుట్లు రాకుండా చేయాలంటే హైడ్రాను విస్తరించాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు తెలిసింది.

# లోన్ యాప్ వేధింపులతో మరోకరు బలి




హైదరాబాద్ : వారం రోజుల క్రితం జీడిమెట్ల కు చెందిన విద్యార్థి బానుప్రకాష్ లోన్ యాప్ వేధింపులు భరించలేక ఫాక్స్ సాగర్ లేక్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరవకముందే మరో ఘటన మేడ్చల్ జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ కు చెందిన %వీ%.వినోద్ భార్య మంజుషాదేవి ఇద్దరు పిల్లలతో కలసి సుచిత్ర సమీపంలోని శ్రీరాం నగర్ లో నివాసముంటున్న బోయిన్ పల్లి లో ఓ ప్రయివేట్ కంపెనీ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. తండ్రి అనారోగ్యంతో లోన్ యాప్ లో తన భార్య పోటో పెట్టి రూ.2514 తీసుకున్నాడు. ఆ డబ్బుల కూడా కట్టేశాడు. అయితే లోన్ యాప్ నిర్వాహకులు వినోద్ ఇంకా డబ్బులు కట్టాలని వేధించడం మొదలు పెట్టారు. లేదంటే ఫోటోలు కుటుంబ సభ్యులకు పంపుతామని బెదిరించారు. రోజూ ఫోన్ చేసి వేధించడంతో వినోద్ తన భార్యకు తెలియకుండా రెండు లక్షల పైగా చెల్లించాడు. అయినా లోన్ యాప్ వేధింపులు తగ్గలేదు.దీంతో విసుగు చెందిన వినోద్ ఇక నాదగ్గర లేవని ఇప్పటికే లోన్ చెల్లించడానికి అప్పుల పాలయ్యాయని తెలిపాడు. చెల్లించక పోతే ఫోటోలను బంధువులకు, స్నేహితులకు పంపుతామని లోన్ యాప్ నిర్వాహలకు బ్లాక్ మెయిల్ చేశారు. వినోద్ డబ్బుల కోసం బయట ప్రయత్నించినా ఎక్కడా కుదరలేదని.. ఇదే విషయాన్ని లోన్ యాప్ వారికి తెలిపిన పట్టించుకోలేదు. చివరకు లోన్ ఆప్ నిర్వాహకులు అన్నంతపని చేశారు.. వినోద్ ఫోటోలను మార్ఫింగ్ చేసి నగ్న వీడియోలను , పోటోలను కుటుంబ సభ్యులకు పంపారు. దీంతో మనస్తాపం చెందిన వినోద్ ఆత్మహత్య పాల్పడ్డాడు. ఆదివారం రోజున బార్యపిల్లలు కార్మిక నగర్ లో ఉన్న సోదరుని ఇంటికి పంపి నేను కూడ వస్తాను అంటూ చెప్పి పంపాడు. ఎవరు ఇంట్లో లేని సమయంలో వినోద్ ఆత్మహత్య పాల్పడ్డాడు. నిన్న సాయంత్రం ఇంటికి వచ్చి చూసిన భార్య పోలీసులకు సమాచారం ఇచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

### ట్యాపింగ్ భుజంగరావుపై మరో కేసు

హైదరాబాద్,రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుపై మరో కేసు నమోదైంది. కూకట్‌పల్లిలోని ఓ భూమి వివాదంలో కలుగజేసుకున్నారని భుజంగరావుపై ఆరోపణలున్నాయి.

# పాలసీల రూపకల్పనలో తెలంగాణ సర్కారుకు జాప్యమెందుకో?

హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టి 10 నెలలు కావస్తున్నది. అయినప్పటికీ ఈ ప్రభుత్వం వివిధ పాలసీలు రూపొందించలేక పోయింది. ఏ ప్రభుత్వమైనా ఎన్నికల్లో గెలిచిన రోజు నుంచి ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉంటుంది. ఈ ఐదేళ్లలోనే తమ పరిపాలన తీరును చూపించి తిరిగి ప్రజల మద్దతు కోరాల్సి ఉంటుంది. అయితే రేవంత్ రెడ్డి సర్కారుకు ఇప్పటికే 10 నెలల గడువు అయిపోయింది. సరిగ్గా నాలుగేళ్ల రెండు నెలలు మాత్రమే ఉన్నది. ఇందులో చివరి ఆరు నెలలు తిరిగి ఎన్నికల సన్నాహాలకే సరిపోతుంది. ఎటు తిరిగీ కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఫలాలు అందించాల్సిన గడువు కేవలం మూడేళ్లపైనే ఉంటుంది. ఆ తరువాత ఏవైనా హడావిడిగా చేపట్టినా ప్రజలు కూడా ఎన్నికలకోసమే చేస్తున్నారన్న చర్చ చేసే ప్రమాదం ఉంది. అయితే పుణ్యకాలం గడిచిపోతున్నా.. పాలకులు వివిధ రంగాల అభివృద్ధి కోసం, ఆర్థిక పరిస్థితి మెరుగుదల కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం పాలసీలు తీసుకు రావాల్సిన అవసరం ఉంటుంది. పాలసీలు రూపకల్పన చేసి, అమలులోకి తీసుకు వచ్చిన తరువాతనే పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి అవకాశం ఉంటుంది. కానీ పాలసీలే రూపకల్పన చేయకపోతే దేనిని చూసి పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారు? ప్రస్తుతం తెలంగాణలో వివిధ రంగాలకు పాలసీలు లేక పోవడంతో పెట్టుబడిదారులు ముందుకు రావడం లేదని, వేచి చూసే ధోరణిలో ఉన్నారని ఎనర్జీ రంగంలో పనిచేసిన ఒక సీనియర్ ఇంజినీర్ అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అప్పగించిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుంచి రాష్ట్రంలో ఏ పాలసీ లేదని వ్యాఖ్యానించారు. పాలసీ లేకపోవడమే నాడు పాలసీగా ఉందని తాము అన్ని పాలసీలు తీసుకు వస్తామన్నారు. కానీ ఇప్పటికే ఆలస్యం అవుతోంది. 'ఆలస్యం అమృతం విషం' అన్న తీరుగా పాలసీల రూపకల్పనలో ఎంత ఆలస్యం అయితే పెట్టుబడుల రాక కూడా అంతే వెనుకకు పోయే ప్రమాదం ఉంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏదైనా తమ ప్రాధమ్యాలకు అనుకూలంగా పాలసీలు రూపొందించాలి. లేదా పాత పాలసీనైనా కొనసాగించాలి. ఇవేవీ చేయకపోతే ముందుకు వెళ్లడం కష్టమవుతోంది. ప్రస్తుతం తెలంగాణ 10 నెలలుగా అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటుందన్న అభిప్రాయాన్ని ఆర్థిక పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు రాబట్టడానికి పారిశ్రామిక పాలసీలు అవసరం అంటున్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి టూరిజం పాలసీ, సోలార్ ఎనర్జీ పాలసీ, ల్యాండ్ పాలసీ, అర్బన్ డెబలప్మెంట్ పాలసీ, ఎడ్యుకేషన్ తదితర పాలసీలు తీసుకు రావాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ పాలసీలు తీసుకు రాలేక పోయింది. దీంతో ఆయా రంగాలలో పెట్టుబడులు పెట్టే వారు వేచి చూసే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది.అర్బన్ డెవలప్‌మెంట్ పాలసీ అమలులోకి తీసుకురాకపోవడంతో హైదరాబాదోపాటు యావత్ తెలంగాణలో స్థిరాస్థి వ్యాపారం దెబ్బతిన్నది. వాస్తవానికి తెలంగాణ ఆదాయంలో స్థిరాస్థి వ్యాపారానిది పెద్ద పీట. అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా పడిపోయింది. అమ్మకాలు, కొనుగోళ్లు చాలా వరకు నిలిచి పోయాయి.



పాత అగ్రిమెంట్లు ఏమైనా ఉంటే పూర్తి చేసుకోవడం మినహా కొత్తవి లేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెపుతున్నారు. మరో వైపు ప్రభుత్వం తాజాగా హైడ్రా పేరుతో చేపట్టిన కూల్చివేతలతో మధ్యతరగతి ప్రజలు హడలెత్తుతున్నారు. ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంట్ పాలసీని ప్రకటించడంతోపాటు హైదరాబాద్ మహానగరంలో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందని పట్టణ నిర్మాణ రంగ నిపుణులు చెపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఎఫ్ఎస్ఐ తీసుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న నేపథ్యంలో ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ధరణిపై ఒక్క అడుగు ముందుకేసిన రేవంత్ రెడ్డి సర్కారు.. భూమి వినియోగంపై పాలసీని తీసుకురావాలని నిపుణులు సూచిస్తున్నారు. భూమి యాజమాన్య హక్కులు ధృవీకరించేలా అమెరికా, అస్ట్రేలియా దేశాలలో ఉన్న తీరుగా పాలసీలు వస్తే.. భూమి వివాదాలకు చెల్లు చీటీ ఇచ్చినట్టు అవుతుందని చెబుతున్నారు. అప్పుడు పెట్టుబడి దారులు ఇక్కడ భూములు కొని పరిశ్రమలు పెట్టడానికి విరివిగా ముందుకు వస్తారని భూమి హక్కుల కోసం పని చేస్తున్న వారు అంటున్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి పర్యాటక పాలసీని తీసుకురావాల్సిన అసవరం ఉంది.మరో వైపు సోలార్ ఎనర్జీని కేంద్రం ప్రోత్సహిస్తోంది. కానీ రాష్ట్రంలో సోలార్ పాలసీని ఇంత వరకు రూపొందించలేదు. దీంతో రాష్ట్రంలో సోలార్ ఎనర్జీపై పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పెట్టుబడిదారులు వేచిచూసే ధోరణిలో ఉన్నారని అంటున్నారు. సోలార్ ఎనర్జీపై పాలసీ ముందుకు వస్తే బీడు భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చే అవకాశం ఉంది. అలాగే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు కూడా ఈ రంగంలో రానున్నాయి. పైగా సోలార్ ఎనర్జీ ఎంత ఉత్పత్తి అయితే మనకు వేసవి కాలంలో అంత అదనపు విద్యుత్తు అందుబాటులో మనవద్దే ఉంటుంది. కానీ సర్కారు ఈ దిశగా వేగంగా చర్యలు తీసుకోక పోవడం వల్ల మనకే పరోక్షంగా నష్టం జరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పాలసీలు తీసుకురావాలని చెపుతున్నారు. పాలసీలు తీసుకురావడం, అమలు చేయడం లో ఆలస్యం జరిగితే ఆ మేరకు రాష్ట్రాని జరిగే నష్టానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆర్థిక రంగ నిపుణులు అంటున్నారు.

# క్యాన్సర్ ఔషధాలపై జిఎస్‌టి తగ్గింపు




న్యూఢిల్లీ: క్యాన్సర్ ఔషధాలపై జిఎస్‌టి కౌన్సిల్ ఊరటనిచ్చింది. క్యాన్సర్ డ్రగ్స్‌పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జిఎస్‌టి రేటు ను 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టి(వస్తు, సేవల పన్ను)ని తగ్గించడంపై జిఎస్‌టి కౌ న్సిల్ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీ సుకోలేదు. ప్రస్తుతం బీమా ప్రీమియంపై జిఎస్‌టి గరిష్ఠ స్థాయిలో 18 శాతం విధిస్తున్నారు. దీనికి తగ్గించాలని మంత్రుల తో పాటు పలువురు పార్లమెంట్ సభ్యులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై జిఎస్‌టి కౌన్సిల్ చర్చ జరిపింది. ఆరోగ్య, జీవితా బీమా ప్రీమియం పై జిఎస్‌టి తగ్గించేందుకు జిఎస్‌టి కౌ న్సిల్ ఏకగ్రీవంగా అంగీకారం తెలిపినప్పటికీ, వచ్చే సమావేశానికి నిర్ణయాన్ని వా యిదా వేశారు. ఈ విషయంలో ఊరట లభించే అవకాశముందని అధికార వర్గా లు పేర్కొంటున్నాయి. సోమవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో 54వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియం చెల్లింపుపై జిఎస్‌టిని తగ్గించే అంశంపై మరింత అధ్యయనం చేయాల్సి ఉందని కౌన్సిల్ భావించింది. కేంద్ర రాష్ట్ర పన్ను అధికారులతో కూడిన ఫిట్‌మెంట్ కమిటీ బీమా ప్రీమియంపై జిఎస్‌టి తగ్గిం పు వచ్చే లాభనష్టాలను భేరీజు వేయనుంది. ఈ అంశంపై విచారణ నిమిత్తం మం త్రుల బృందానికి పంపారు.ఆరోగ్య బీమాపై జిఎస్‌టి రేటు తగ్గింపుపై అధ్యయ నం చేసేందుకు బీహార్ ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రుల బృందం ఏర్పాటైంది. ఈ మంత్రివర్గం వచ్చే నెల చివరి నాటికి నివేదికను సిద్ధం చేయాల్సి ఉంటు ంది. 2024 నవంబర్‌లో జరిగే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో దీనిపై మళ్లీ చర్చిం చి, ఒక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.


### తీర్థయాత్రలు చేపట్టే వారికి ఊరట

క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం ఉన్న 12 శాతం జిఎస్‌టి రేటును 5 శాతానికి తగ్గి స్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్నాక్స్‌పై జిఎస్‌టిని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గిస్తున్నట్టు నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో మతపరమైన యాత్రలు చేసే వారి కి శుభవార్త అందించారు. ఇకపై మతపరమైన తీర్థయాత్రలు చేపట్టే వారు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవడంపై 18 శాతానికి బదులుగా 5 శాతమే జిఎస్ టి చెల్లించాలని సమావేశంలో నిర్ణయించారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. జిఎస్‌టి పరిహార సెస్సు కొనసాగించాలా, లే దా అనే అంశంపై మంత్రివర్గానికి సిపార సు చేస్తున్నట్టు ఆర్థికమంత్రి తెలిపారు. ఆ న్‌లైన్ గేమింగ్‌పైనా కౌన్సిల్ చర్చించింది.

# మరో రైలు ప్రమాదానికి భారీ కుట్ర..

లక్నో:ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రైలు (ట్రైన్) పట్టాలపై సిలిండర్ పెట్టి రైలు పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించిన ఘటన మరవక ముందే అలాంటి ఘటనే తాజాగా మరొకటి చోటు చేసుకుంది. రాజస్థాన్ (రాజస్థాన్)లోని అజ్మీర్‌లో (అజ్మీర్) రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది.

పూలేర –అహ్మదాబాద్ రూట్‌లో రైలు ట్రాక్‌పై దుండగులు సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెను (సిమెంట్ బ్లాక్) ఉంచారు. దీంతో రైలు సిమెంట్ దిమ్మెను ఢీ కొట్టుకుంటూ ముందుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రైలు ఇంజిన్‌తోపాటు కొంత భాగం దెబ్బతిన్నది. ఈ ఘటనపై లోకో పైలట్ ఆర్పీఎఫ్ అధికారులకు సమాచారం అందించారు. ప్రమాద ప్రాంతంలో విరిగిన సిమెంట్ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, రెండు రోజుల క్రితం యూపీలో భివాండి–ప్రయాగ్‌రాజ్ కాళిందీ ఎక్స్‌ప్రెస్‌కు కాన్పూర్‌లో పెను ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. ట్రాక్‌పై ఉంచిన గ్యాస్ సిలిండర్‌ను రైలు ఢీకొంది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రైలును పట్టాలు తప్పించడానికి జరిగిన విద్రోహ చర్యగా దీనిని కోరుకుంటున్నామని, ఘటనా స్థలంలో ఒక పెట్రోల్ బాటిల్,



అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి 8.20 గంటలకు రైలు అతివేగంతో వెళ్తుంది, పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించిన లోకో పైలెట్ ఎమర్జెన్సీ బ్రేకులు ప్రయోగించారు. అయినప్పటికీ రైలు సిలిండర్‌ను ఢీకొనడంతో అది పట్టాలకు దూరంగా ఎగిరిపడింది. ఘటనపై కేసు నమోదైందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసు అధికారి తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com